ABN ఆంధ్రజ్యోతి

# బ్యాంకింగ్ సేవలపై ప్రజల్లో అవగాహన: కలెక్టర్



ఆర్థిక కేంద్రీకృత పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేశ్‌కుమార్, తదితరులు

పాడేరు, జూలై 1(ఆంధ్ర జ్యోతి): ప్రజల్లో బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక, బీమా పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై 1 నుంచి 30 తేదీ వరకు జిల్లాలోని 22 మండలాల పరిధిలోని 430 గ్రామ పంచాయతీల్లో ప్రజలకు బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సేవలు, బీమా పథకాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సాహిత్, ఎల్‌డీఎం మాతునాయుడు, జిల్లా పరిశ్రమల అధికారి రవిశంకర్, జిల్లా సెరీకల్చర్ అధికారి అప్పారావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బీఎస్.నందు పాల్గొన్నారు.